

ముస్తాబైన గురుద్వారా

● నేటి నుంచి వైశాఖీ ఉత్సవాలు

అమీర్‌పేట, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): వైశాఖీ ఉత్సవాలకు అమీర్‌పేటలోని గురుద్వారా ముస్తాబైంది. ఉత్సవాలు శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు వైభవంగా జరుగనున్నాయి. ప్రబంధక్ కమిటీ గురుద్వారా సాహెబ్ ఆధ్వర్యంలో జరుగనున్న ఉత్సవాలకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలోనే వైశాఖీ ఉత్సవాలను ప్రతి సంవత్సరం అమీర్‌పేట గురుద్వారా వేదికగా నిర్వహిస్తారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమృత పాన్ కార్యక్రమం ద్వారా సిక్కు మత గురువులు ప్రత్యేకంగా తయారు చేసిన పానీయాన్ని పిల్లలు, యువకులు, మహిళలకు అందజేస్తారు. 13విశాల్ దివాస్ కార్యక్రమంలో భాగంగా ధరంకరం రోడ్డులోని గురుగోబింద్‌సింగ్ గ్రౌండ్‌లో రాగి జత్తాస్‌గా పిలిచే అమృతసర్ గురుద్వారాకు చెందిన సిక్కు మత గురువులైన గురుప్రీత్‌సింగ్, గుర్బిందర్ సింగ్, విశాల్‌సింగ్‌ల బృందం ద్వారా గుర్బాణి కీర్తనల ఆలపాన, గురుగ్రంధ పఠనం ఉంటుందని గురుద్వారా ఉపాధ్యక్షులు సర్దార్ లాహోర్‌సింగ్, కార్యదర్శి సురేందర్‌సింగ్‌లు వెల్లడించారు. 14న అర్ధరాత్రి వరకు కీర్తన్ దర్బార్ పేరిట గుర్బాణి కీర్తనలు పఠించే కార్యక్రమం గురుద్వారాలో జరుపనున్నారు. ఈ ఉత్సవాలను నేరుగా తిలకించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది సిక్కులు రానున్న నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ గ్రౌండ్‌లో భారీ ఏర్పాట్లు చేశారు.



ఓయూ ప్రధాన రహదారిపై ఆందోళన చేస్తున్న విద్యార్థులు

ఓయూలో నాణ్యమైన భోజనం అందించాలి

తార్నాక, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీలోని హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ఓయూలోని ప్రధాన రహదారిపై బైఠాయించి విద్యార్థినిలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటి మెంబర్ అలివేలి రాజు మాట్లాడుతూ.. ఓయూ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇటీవల బీఈడీ హాస్టల్‌లో టిఫిన్‌లో బల్లి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఓయూ అధికారులు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెరుగైన భోజన వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు.

అర్ధరాత్రి ఒంటరిగా వెళ్తున్న వ్యక్తిపై దాడి

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): రాత్రివేళ ఒంటరిగా వెళ్తున్న వ్యక్తి డబ్బులు ఇవ్వలేదని దాడి చేసిన ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కృష్ణానగర్ ప్రాంతంలో నివసించే మంద రమేష్ హైటెక్ సిటీలో ఆఫీస్ బాయ్. ఈనెల 9వ తేదీ రాత్రి 9.20 గంటల సమయంలో ఇంటికి వెళ్తుండగా జానకమ్మతోట వద్దకు రాగానే నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు ఆపి డబ్బులు అడిగారు. తనవద్ద డబ్బులు లేవని చెప్పడంతో ఫోన్ ఇవ్వమని అడిగారు. దీంతో రమేష్ తన ఫోన్ జేబులో పెట్టుకోగానే వారు బలవంతంగా జేబులోని ఫోన్ తీయబోయారు. అడ్డుకోబోయిన రమేష్‌పై దాడి చేశారు. వారిలో ఒక వ్యక్తి రాయితో తలపై కొట్టగానే రక్తస్రావం అయింది. దీంతో రమేష్ పెద్దగా అరవగా అటుగా వెళ్తున్న వారు సహాయం కోసం వచ్చారు. గాయాలైన రమేష్ తన సోదరుడి సహాయంతో వైద్యచికిత్స చేయించుకుని మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

అల్వాల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): తాళం వేసిన ఇంట్లో దుండగులు చోరబడి బంగారు ఆభరణాలు, నగదు దోచుకుని వెళ్లిన సంఘటన అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రైవేట్ ఉద్యోగాలు చేసే రవి(40), సోదరుడు విజయ్ వెస్ట్ వెంకటాపురంలోని శుభోదయనగర్‌లో నివాసం ఉంటున్నారు. ఉగాది పండుగ పురస్కరించుకుని వీరిద్దరు కుటుంబంతో ఈనెల 7న సొంతూరుకు వెళ్లారు. బుధవారం రాత్రి విజయ్ కుటుంబంతో ఊరి నుంచి బయలుదేరి గురువారం ఉదయం ఇంటికి వచ్చారు. రవి ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో దొంగతనం జరిగిందని గ్రహించారు. దీంతో వారు వెంటనే పోలీసులకు సమాచారమందించారు. బీరువాలోని రెండు తులాల బంగారు నగలు, యాభై వేల రూపాయల నగదు అపహరణకు గురైందని రవి సోదరుడు విజయ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తలుపు తాళం పగులగొట్టి దొంగలు ఇంట్లోకి ప్రవేశించి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్రవాహనాల దొంగ అరెస్టు

మల్కాజిగిరి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనాలు దొంగతనం చేసి తప్పించుకు తిరుగుతున్న ఓ వ్యక్తిని మల్కాజిగిరి పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అతడి నుంచి రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక బసవకళ్యాణ్‌కు చెందిన మిధున్‌పటేల్(25) కొంతకాలంగా మల్కాజిగిరిలోని ఫ్రూట్స్ దుకాణంలో పనిచేస్తున్నాడు. కాగా గత జనవరిలో రెండు ద్విచక్రవాహనాలను దొంగలించాడు. అప్పటినుంచి అతడు పరారీలో ఉన్నాడు. కాగా గురువారం వాహనాల తనిఖీల్లో భాగంగా జడ్‌టీఎస్ వద్ద దొంగిలించిన వాహనంపై వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అతడి వద్ద వాహనానికి సంబంధించిన పత్రాలు లేకపోవడంతో అదుపులోకి తీసుకుని విచారించగా జనవరిలో మల్కాజిగిరి నుంచి రెండు ద్విచక్రవాహనాలు దొంగిలించినట్లు చెప్పాడు. దీంతో అతడి నుంచి రెండు వాహనాలు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

రామంతాపూర్‌లో పసికందు మృతదేహం లభ్యం

రామంతాపూర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామంతాపూర్ శారదానగర్‌లో గురువారం కుళ్లిన స్థితిలో ఉన్న పసికందు మృతదేహం లభించింది. ఈ ప్రాంతంలోని శోభ రెసిడెన్సీ దగ్గర ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న గార్బేజ్ పాయింట్‌లో పసికందు మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పసికందు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. కాగా పసికందు మృతదేహాన్ని ఎక్కడి నుంచో కుక్కలు తీసుకువచ్చి ఇక్కడ పడేసి ఉంటాయని, సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నట్లు ఎస్‌ఐ రమేష్ తెలిపారు. ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వాట్సా‌ప్‌కు వచ్చిన లింక్‌ను క్లిక్ చేసి..
రూ.లక్ష పోగొట్టుకున్న గృహిణి

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): బ్యాంక్ ఖాతా అప్‌డేట్ చేసుకోవాలని వాట్సప్‌కు వచ్చిన మేసేజ్‌కు స్పందించిన గృహిణి బ్యాంక్‌ఖాతా నుంచి లక్ష రూపాయాలు పోగొట్టుకున్న సంఘటన ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. బాధితురాలి కథనం ప్రకారం... ఘట్‌కేసర్ మున్సిపల్, బొక్కొనిగూడకు చెందిన అర్చనకు బుధవారం మధ్యాహ్నం తన సెల్‌పోన్ వాట్సప్‌కు మీ బ్యాంక్ ఖాతాను అప్‌డేట్ చేయించుకోవాలని లేదంటే ఖాతా బ్లాక్ అవుతుందని మేసేజ్ వచ్చింది. అది నమ్మిన అర్చన అప్‌డేట్ చేసుకోవడానికి వాట్సప్‌లో వచ్చిన లింక్‌ను క్లిక్ చేసి అడిగిన వివరాలను వాట్సప్‌లో పొందుపరించింది. పాన్‌కార్డు నెంబర్ పొందుపరిచిన అనంతరం వచ్చిన ఓటీపీని సైతం ఎంటర్ చేసింది. సాయంత్రం బ్యాంకు ఖాతా చెక్‌చేసుకోగా లక్ష రూపాయాలు మాయమయ్యాయి. దీంతో ఆందోళనకు గురైన ఆమె ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.



ప్రభుత్వ సలహాదారుడిని కలిసి ఈద్ ముబారక్ చెప్పిన స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయారెడ్డి



రహమత్‌నగర్‌లో ప్రార్థనల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత అజారుద్దీన్, కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్



రహమత్‌నగర్ బీఆర్ఎస్ నాయకుడు బషీర్ నివాసంలో ఏర్పాటు చేసిన విందులో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



బల్కంపేట మసీద్ బస్తీలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, నర్సింహ, తదితరులు

ఘనంగా రంజాన్ వేడుకలు



రహమత్‌నగర్ మైదానంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

● ఈద్గాల వద్ద సామూహిక ప్రార్థనలు
● ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు

బంజారాహిల్స్/అమీర్‌పేట, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ బంజారాహిల్స్ ఖైరతాబాద్ నియోజకవర్గంలో గురువారం రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. మసీదులలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లింలు ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకుంటూ ఆలింగనాలు చేసుకున్నారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 10జహీరానగర్ ఈద్గాలో వెయ్యి మందికిపైగా ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు. రోడ్డు నెంబరు-7 మసీదు వద్ద బంజారాహిల్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హరిబాబు ముస్లింలకు ఈద్ ముబారక్ చెప్పారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు. మాదాపూర్ ఈద్గాలో 10 వేల మంది ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.

ఖైరతాబాద్: ఖైరతాబాద్‌లోని ప్రాచీన కుతుబ్‌షాహి మసీదుతో పాటు నెక్లెస్‌రోడ్డులోని ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు జరిగాయి. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ విజయారెడ్డి, మాజీ కార్పొరేటర్ ఎస్‌కె షరీఫ్ పలువురు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

యూసుఫ్‌గూడ: రహ్మత్‌నగర్ మైదానంలో ఏర్పాటు చేసిన ఈద్గా ప్రార్థనల వేదిక ఆధ్యాత్మిక భావాలతో అలరాడింది. ఈ వేడుకకు టీమ్ ఇండియా కెప్టెన్ అజారుద్దీన్, అతడి తనయుడు అసదుద్దీన్, కార్పొరేటర్లు సీఎన్‌రెడ్డి, బాబా ఫస్సీయుద్దీన్, సీనియర్ నాయకులు భవానీ శంకర్‌తో పాటు పలువురు నేతలు పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

బీఆర్ఎస్ రహ్మత్‌నగర్ నాయకుడు బషీర్, బోరబండ డివిజన్ నాయకుడు మోయిజ్ నివాసాల్లో ఏర్పాటు చేసిన విందులో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పాల్గొన్నారు.



జహీరానగర్ ఈద్గాలో సామూహిక ప్రార్థనలో ముస్లింలు



ఖైరతాబాద్‌లో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే దానం నాగేందర్



కాంగ్రెస్ పార్టీ నగర ఉపాధ్యక్షుడు మహమ్మద్ మహసిన్ ఖురేషి ఆధ్వర్యంలో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రవిగౌడ్, కృష్ణకుమార్, ఆకాష్, యాదగిరి యాదవ్
- ఎర్రగడ్డ, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి)



వెస్ట్ శ్రీనివాస్ నగర్ కాలనీలో మసీదు వద్ద ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ పీవీ రవిశేఖర్ రెడ్డి
- పంజాగుట్ట, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి)



మసీదు వద్ద ముస్లింలకు శుభాకాంక్షలు చెబుతున్న బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసులు



నెక్లెస్‌రోడ్ ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

అలరించిన బాలనాగమ్మ పద్యనాటకం

బంజారాహిల్స్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ఉగాది పద్యనాటకోత్సవాల్లో భాగంగా పొత్తూరు వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాటికలు ఆకట్టుకుంటున్నాయి. ఫిలింఛాంబర్ ఆవరణలోని రామానాయుడు కళామండపంలో గురువారం బాల నాగమ్మ పద్యనాటకాన్ని నవ క్రాంతి కల్చరల్ అసోసియేషన్ రంగస్థల నటులు ప్రదర్శించారు. ఈ నాటక ప్రదర్శన దాదాపు రెండున్నర గంటల పాటు సాగింది. శ్రీకృష్ణుడిగా గాన విశారద షణ్ముఖి విజయకుమార రాజు, అర్జునుడిగా గాన విరాట్ కె.కృష్ణ చైతన్య నటించగా కార్యవర్థిగా విక్టరి మరియాదాస్, మాయల పకీర్‌గా ఎం.అర్జునరావు, బాలవర్థిగా బి.నారాయణస్వామి, పులిరాజుగా పి.ఆంజనేయులు, బసవేశ్వరుడిగా డి.జయరాం, తిప్పడుగా ఎస్.గురునాథాచారి, కాపాలిగా నాగరాజ్, బాల నాగమ్మగా నాట్యమయూరి ఎస్.తిరుమలాబి, సంగుగా రత్నశ్రీ, లచ్చిగా మనుప్రియ నటించారు. వీరికి సంగీతం కె.సత్తిబాబు, డోలక్ వీర్రాజు సహకారం అందించారు. వీనుల విందుగా సాగిన ఈ నాటకాన్ని సినీ ప్రేక్షకులు, కళాభిమానులు వీక్షించి పరవశించిపోయారు. నేటి సమాజంలో పద్య నాటకాలు, స్టేజీ నాటకాలు కనుమరుగవుతున్న తరుణంలో నేటితరం కళాకారులకు, సినీ ప్రేక్షకులకు పద్యనాటకాల గురించి తెలియజేసేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పొత్తూరు వెంకట సుబ్బారావు తెలిపారు.



బాల నాగమ్మ నాటకాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు



శిల్పారామంలో భరతనాట్య ప్రదర్శన

మాదాపూర్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): ఉగాది సందర్భంగా సెలవును పురస్కరించుకొని సందర్శకుల కోసం గురువారం మాదాపూర్ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బెంగళూరుకు చెందిన ప్రముఖ భరత నాట్య కళాకారిణి భావన వెంకటేశ్వర, ఆమె కుమార్తె ధన్యశ్రీ భరతనాట్యం ప్రదర్శించారు. అమృత ఆర్ట్స్ అకాడమీ గురువర్యు లు శ్రీమతి సాయి గిత శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో వర్షిత, వినోద, సంహిత, జాహ్నవి, లక్ష్మి, నందిని, కాత్యాయని, రోషిని, దీక్ష, సహస్ర, శ్రీజ, తేజ, తుషార పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగొచ్చిన యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. మోపూరి వినోద్ కుమార్ సినిమాల్లో ఆర్టిస్ట్. ఇతను తన తల్లితో పాటు స్నేహితులు ప్రవీణ్‌కుమార్, సృజన్, నవీన్‌తో కలిసి జవహర్‌నగర్‌లో ఓ రూమ్ తీసుకుని ఉంటున్నారు. బాపట్ల జిల్లా పూనూరు మండలం యాదన్నపురం గ్రామానికి చెందిన రాయని వంశీ యూట్యూబ్ స్క్రిప్ట్ రైటర్‌గా చేస్తూ జవహర్‌నగర్‌లో ఒంటరిగా రూమ్‌లో ఉండేవాడు. వినోద్‌రూమ్ వారం రోజుల క్రితం రూమ్ కాళీ చేసి వచ్చాడు. ఈనెల 9వ తేదీ రాత్రి రాయని వంశీ మద్యం తాగి మరో క్వార్టర్ తీసుకుని రూమ్‌కు వచ్చాడు. వచ్చిన వెంటనే నేను చచ్చిపోతాని పెద్దగా అరిచాడు. స్నేహితులు కాసేపు మాట్లాడి సముదాయించగా తాను రూమ్ కాళీ చేసి ఊరెళ్లిపోతున్నానని చెప్పి వెళ్లిపోయాడు. కాసేపు చూసిన రూమ్ సభ్యులు తలుపు వేసుకున్నారు. అర్ధరాత్రి తరువాత సాయి అనే స్నేహితుడు రావడంతో ప్రవీణ్ కలిసి సిగిరెట్ తాగేందుకు టెర్రస్‌పైకి వెళ్లారు. అప్పుడు రాయని వంశీ టవల్‌లో బవనం పిల్లర్‌కు ఉరేసుకుని మృతి చెంది ఉండడాన్ని చూసి వెంటనే భవనం యజమాని మొబిన్‌కు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్రవాహనం చోరీ

యూసుఫ్‌గూడ: అపార్ట్‌మెంట్ పార్కింగ్‌లో పెట్టిన ద్విచక్రవామనం చోరీ అయింది. శ్రీనివాస్‌నగర్ వెస్ట్‌లోని సాయి వెంకటేశ్వర రెసిడెన్సీలో నివాసం ఉండే కా సాని వెంకటేశ్వర్లు కాంట్రాక్టర్‌గా పని చేస్తుంటాడు. ఈనెల 7వ తేదీ రాత్రి తన బైక్‌ను అపార్ట్‌మెంట్ సెల్లార్ పార్కింగ్‌లో పెట్టాడు. మరసుటి రోజు ఉదయం కనిపించలేదు. మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



జ్యోతీరావు పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్, మామిడి నర్సింహరావు, తదితరులు



తెలంగాణ భవన్‌లో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్లు వెంకటేష్, మన్నె కవితారెడ్డి, ఖైరతాబాద్ బీఆర్ఎస్ నాయకుడు గోవర్ధన్ రెడ్డి

జ్యోతీరావు పూలేకు నివాళి

బంజారాహిల్స్/ఖైరతాబాద్,ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): భారత తొలి సామాజిక విప్లకారుడు జ్యోతీరావు పూలే అని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. జ్యోతీరావు పూలే జయంతి సందర్భంగా గురువారం ఫిలింనగర్ చౌరస్తాలో దానం నాగేందర్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మామిడి నర్సింగరావు, కాటూరి రమేష్, ఆకుల రాజు, శ్యామ్‌నాయుడు పాల్గొన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్లు మన్నె కవితారెడ్డి, వెల్దండ వెంకటేష్, ఖైరతాబాద్ నియోజకవర్గ నాయకులు మన్నె గోవర్ధన్‌రెడ్డి, విప్లవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఖైరతాబాద్: ఖైరతాబాద్ గ్రంథాలయ చౌరస్తా వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ విజయారెడ్డి, మహేందర్ బాబు, ప్రవీణ్‌కుమార్, తదితరులు జ్యోతీరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఇందులో నిర్వాహక సంఘం ఛైర్మన్ మధుకర్‌యాదవ్, గంగాధర్ యాదవ్, మంత్రి సచ్‌దేవ్, రాకేష్ ముదిరాజ్, శ్రీకాంత్, విశాల్‌బాబు, రతన్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

● చింతలబస్తీ రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ బీసీ కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు నర్సింహా యాదవ్ జ్యోతీరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రతినిధులు ప్రకాష్‌సింగ్, తుమ్మూరు శ్రీరాములు, ఆవుల నరేష్, మురళి, సాయంనరేష్, నరేష్‌సింగ్ పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడ: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ నియోజకవర్గంలోని బోరబండ డివిజన్‌లోని వీకర్ సెక్షన్‌లో జ్యోతీరావు పూలే జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు విజయకుమార్, ఏడీ మధు, బావురావు, యూసుఫ్, రహమత్ బాబా నాయక్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హాజరై జ్యోతీరావు పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

● బోరబండ ఎస్ఆర్‌టీనగర్‌లో బీఆర్ఎస్ నాయకులు పవనం శంకర్, విజయకుమార్, దేవముని, దశరథం నాగమణి, పద్మ, కిరణ్ కుమార్ తదితరులు జ్యోతీరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఎర్రగడ్డ: ఎర్రగడ్డ హేమవతి నగర్ చౌరస్తాలో ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడల రవిగౌడ్, పలువురు నాయకులు జ్యోతీరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర కృష్ణ కుమార్, గంట మల్లేష్, మొహమ్మద్ సర్దార్, పేగడ ఆకాష్, లహర్ గాంధీ, చిన్న, గణేష్ యాదవ్, నర్సింగ్ పాల్గొన్నారు.

పంజాగుట్ట: సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో యునైటెడ్ పూలే ఫ్రంట్ కో కన్వీనర్ బొల్ల శివశంకర్ మహాత్మా జ్యోతీరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ విద్యార్థి విభాగం కన్వీనర్ ఎల్లాల దత్తత్రేయ, నాయకులు ఆలకుంట హరి, సత్యవతి, గీత, లింగం, గుర్రం శ్రావణ్, జాగృతి నాయకుడు నర్సన్న, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అదనపు కమిషనర్లు శ్రీవాస్తవ, నళిని పద్మావతి, యాదగిరిరావు, చీఫ్ ఎంటమాలజిస్ట్ రాంబాబు



అంబేద్కర్ ఓపెన్ వర్సిటీలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి వీసీ ప్రొ.కె.సీతారామారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా.ఏ.ఎస్.రెడ్డి, డైరెక్టర్ ప్రొ.ఈ.సుధారాణి, ఈఎంఆర్, ఆర్‌సీ డైరెక్టర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, పరీక్షల నియంత్రణాధికారి డా.పి.వెంకటరమణ పాల్గొన్నారు.



దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి కమర్షియల్ డైరెక్టర్ రాములు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సివిల్ ఎస్ఈ శ్రీనివాస్, జనరల్ మేనేజర్ నాయక్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న జూబ్లీహిల్స్ డివిజన్ బీజేపీ నాయకులు



ఖైరతాబాద్ బీసీ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, అనిల్‌కుమార్ యాదవ్



బోరబండ డివిజన్ వీకర్ సెక్షన్‌లో జ్యోతీరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



బోరబండ ఎస్ఆర్‌టీ నగర్‌లో జ్యోతీరావు పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మహాత్మా జ్యోతీరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు



సంఘుసంస్కర్త మహాత్మా జ్యోతీరావు పూలే చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



చింతలబస్తీలో జరిగిన కార్యక్రమంలో నివాళులర్పిస్తున్న బీసీ కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు నర్సింహ యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి, ఇన్‌చార్జి శ్రీధర్‌రెడ్డి

బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

బోయినపల్లి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గ ఉప ఎన్నికలతో పాటు పార్లమెంట్‌కు జరగనున్న ఎన్నికలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితను, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. రానున్న ఉపఎన్నికతోపాటు పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లడానికి కంటోన్మెంట్ ముఖ్యనేతలతో బోయినపల్లిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి శ్రీధర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖరొరెడ్డి మాట్లాడుతూ నివేదిత, లక్ష్మారెడ్డి గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మాజీ సభ్యులు పాండుయాదవ్, లోకనాథం, శ్యామ్‌కుమార్, నళినికిరణ్, అనితప్రభాకర్, టీఎస్.శ్రీనివాస్, ఆకుల రూప, కేటీ.శంకర్‌రావు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పెద్దాల నరసింహ, పనస శ్రీకాంత్, శివ, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



తుకారాంగేట్‌లో యువతీయువకులకు కౌన్సెలింగ్ ఇస్తున్న గోపాలపురం ఏసీపీ సుబ్బయ్య, తుకారాంగేట్ సీఐ అంజనేయులు

తుకారాంగేట్‌లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ఎన్నికల్లో ప్రలోభాలకు లొంగకండి: ఏసీపీ

అడ్డగుట్ట, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు యువతీయువకులు ముందుకు రావాలని నార్త్‌జోన్ గోపాలపురం ఏసీపీ సుబ్బయ్య సూచించారు. గురువారం తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అంబటి అంజనేయుల ఆధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ నుంచి మొదలై ఆజాద్‌చంద్రశేఖర్‌నగర్, అడ్డగుట్ట తుకారాం గేట్, మరాఠాబస్తీ, అడ్డగుట్ట రెండు పులలబస్తీ, సాయినగర్, సెయింట్ మార్క్స్ హైస్కూల్, ఇందిరాలక్ష్మీనగర్ పరిసర ప్రాంతాల మీదుగా ఫ్లాగ్ మార్చ్ సాగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ధైర్యంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఓటు మన హక్కు అని యువతీయువకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎవరైనా డబ్బు పంపకాలు జరిపితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు నరేష్, వెంకటేశ్వర్లు, నరేష్, రమేష్, నాగేశ్వర్‌రావు, గౌరి, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



చింతపండు మల్లేశ్‌కు కాంగ్రెస్ కాండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

కాంగ్రెస్‌లో చేరిన మల్లేశ

మారేడుపల్లి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కంటోన్మెంట్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు చింతపండు మల్లేశ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, శ్రీవెంకటేశ్వర పెరుమాల్ దేవస్థానం పాలకమండలి మాజీ చైర్మన్ చింతపండు మల్లేశ్ కొంత కాలం క్రితం బీఆర్ఎస్‌లో చేరారు. ఇక కాంగ్రెస్ అగ్రనేతల ఆహ్వానం మేరకు ఆయన సొంత గూటికి తిరిగొచ్చారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి మల్లేశ్‌కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు జరుగనున్న ఉప ఎన్నికతో పాటు మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు.

దానంను గెలిపిస్తాం : వెంకటస్వామి



సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి నాగేందర్‌కు మద్దతు తెలుపుతున్న వడ్డెర సంఘం ప్రతినిధులు

అడ్డగుట్ట, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని అడ్డగుట్ట వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి దండుగుల వెంకటస్వామి తెలిపారు. గురువారం అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దానం నాగేందర్‌ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజల మనిషిగా అందరికీ సుపరిచితుడైన దానం నాగేందర్‌కు వడ్డెర సంఘం తరఫున పూర్తిమద్దతు ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం యువజన రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్, రాములు, ముత్యాలు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు దానం నాగేందర్‌ను ఖైరతాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా వడ్డెరసంఘం ప్రతినిధులతో కలిశారు.

బీజేపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరు

కవాడిగూడ, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని ఆ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం అభ్యర్థి జి. కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కవాడిగూడ డివిజన్‌లో గాంధీనగర్ బ్రిడ్జి, ఎల్ఐసీ కాలనీ, అంబేడ్కర్‌నగర్, పీఎన్ చారి బస్తీ, గగన్‌మహల్, మునిసిపల్ క్వార్టర్స్ జ్యోతినగర్ చౌరస్తాలలో కార్పొరేటర్లు జి. రచనశ్రీ, పావని వినయ్‌కుమార్‌తో కలిసి జీపు యాత్ర నిర్వహించారు. గగన్‌మహల్‌లో ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్ కుటుంబసభ్యులు కిషన్‌రెడ్డికి స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన జ్యోతీరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించి బీజేపీని గెలిపించాలని కోరాలని సూచించారు.

చిక్కడపల్లి: ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా ప్రజల కోసం పని చేసిన వ్యక్తి మోదీ అని కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం గాంధీనగర్ డివిజన్‌లో ఆయన జీపుయాత్ర నిర్వహించారు.



సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో రంజాన్ వేడుకలను గురువారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బాలంరాయి, చిలకలగూడ, మైలార్‌గడ్డ, వారాసిగూడ, షాబాద్‌గూడ, మహ్మద్‌గూడ, బౌద్ధనగర్, బోయినపల్లి, సికింద్రాబాద్, బొల్లారం, తిరుమలగిరి, తార్నాక, అడ్డగుట్ట తదితర ప్రాంతాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, పెద్దలు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేష్, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్, కార్పొరేటర్ హేమ, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కంటోన్మెంట్ సభ్యులు, మాజీ సభ్యులు, నాయకులు పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.





బాలంరాయిలో జరిగిర రంజాన్ వేడుకల్లో కాంగ్రెస్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేష్ తదితరులు



చిలకలగూడలో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు



చిలకలగూడలో జరిగిన రంజాన్ వేడుకల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్, కార్పొరేటర్ సామల హేమ

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

బౌద్ధనగర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గంలోని చిలకలగూడ, మైలార్‌గడ్డ, వారాసిగూడ, షాబాద్‌గూడ, మహ్మద్‌గూడ, బౌద్ధనగర్ తదితర ప్రాంతాల్లోని మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిలకలగూడ, వారాసిగూడ తదితర ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్, సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామలహేమ, యువనాయకులు సుంకు రామచందర్, సుమిత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ముస్లింలను ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. జహంగీర్, ఖదీర్, గౌస్, సర్దార్, షకీల్‌ఖాన్, మహ్మద్ వహీదుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

● తిరుమలగిరి: బొల్లారంలోని రిసాలబజార్ ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేకప్రార్థనలు చేశారు. చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో మతగురువు ఇమాద్ రాజా, ఇక్బాల్, అహ్మదుల్లాఖాన్, మిర్జా సయిద్ బేగ్, మనోర్వల్లిఖాన్, ఎంఏడీఅనీస్, రహీంఖాన్ పాల్గొన్నారు.

● తిరుమలగిరి విలేజ్‌లోని మసీద్-ఈ-క్యూబలో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. కంటోన్మెంట్ బోర్డ్ 7వ వార్డ్ మాజీ సభ్యుడు ప్యారసాని శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత హాజరయ్యారు, కేటీ.శంకర్‌రావు, వార్డ్-7 బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు యశ్వంత్ కుమార్, నాయకులు రాజారెడ్డి, వార్డ్-7 బీఆర్ఎస్ బీసీసెల్ ఉపాధ్యక్షుడు ఉమేష్, నందు కుమార్, సతీష్, వార్డ్-7 బీఆర్ఎస్ మహిళా ఉపాధ్యక్షురాలు అనురాధరెడ్డి, రజినీ, లత పాల్గొన్నారు.

● బోయినపల్లి: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బోయినపల్లి పోలీస్‌స్టేషన్ చౌరస్తాలో జరిగిన రంజాన్ వేడుకలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ చేరికల కమిటీ ప్రతినిధి జంపన్న ప్రతాప్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేష్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీవిభాగం నాయకులు మొహ్మద్ సిరాజ్, షకీబ్ హుస్సేన్, చోటు, మౌలా, నజీర్, అజామ్, జావేద్, ఇంతియాజ్, బషీర్, ఇస్తియద్, మిశ్రీ పాల్గొన్నారు.



కంటోన్మెంట్ 1వ వార్డులో ముస్లింలతో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, ముస్లిం బోర్డు నాయకులు



తిరుమలగిరిలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు, ఎస్ఐలు శ్రీకాంత్, రాంచందర్



బొల్లారం ఈద్గాలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న బోర్డ్ మాజీ సభ్యుడు లోక్‌నాథ్



బాలంరాయిలో ముబారక్ చెప్పుకుంటున్న చిన్నారులు



చిలకలగూడ ఈద్గామైదానంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



కంటోన్మెంట్ మూడోవార్డులో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత



బోయినపల్లిలో జరిగిన వేడుకల్లో జంపన్న ప్రతాప్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేష్



తిరుమలగిరి విలేజ్‌లో జరిగిన రంజాన్ వేడుకల్లో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

బలవంతంగా డబ్బు వసూలు చేస్తున్న ట్రాన్స్‌జెండర్, బాలుడి అరెస్ట్

తిరుమలగిరి ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో లోత్‌కుంట వద్ద వాహనదారుల నుంచి బలవంతంగా డబ్బు వసూలు చేస్తున్న ట్రాన్స్‌జెండర్‌ను, బాలుడ్ని పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఎస్ఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం .. సూరారం జీడిమెట్లకు చెందిన స్వప్న కుమారి(37) ట్రాన్స్‌జెండర్. కౌకూర్ ప్రాంతానికి చెందిన ఓ బాలుడు(17) బాలిక దుస్తులు ధరించి ట్రాన్స్‌జెండర్‌గా కొనసాగుతున్నాడు.

ఇద్దరూ కలిసి వాహనాదారులు, దుకాణాదారులు, పాదచారుల వద్ద బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. అయితే స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇద్దరినీ అరెస్టు చేశారు. ఆ బాలుడ్ని సైదాబాద్ జువెనైల్‌హోంకు తరలించారు. వారి నుంచి రూ.3,490 సీజ్ చేశారు.

బీజేపీ ధార్మిక పరిషత్ రాష్ట్రకార్యవర్గ సభ్యుడిగా సుభోద్ గుప్తా



నియామక పత్రాన్ని అందుకుంటున్న సుభోద్ గుప్తా

రాంగోపాల్‌పేట్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): బీజేపీ ధార్మిక పరిషత్ (ఎండోమెంట్ సెల్) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సికింద్రాబాద్‌కు చెందిన చొల్లేటి సుభోద్‌గుప్తా నియమితులయ్యారు. ఈ మేరకు నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సుభోద్‌గుప్తాకు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రారావు నియామకపత్రాన్ని అందించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన బీజేపీ రాష్ట్ర ఎండోమెంట్ సెల్ కన్వీనర్ సూర్యప్రకాష్‌కు, కోకన్వీనర్ ప్రకాష్‌కు, మాజీ ఎమ్మెల్సీకి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డికి ధన్యావాదాలు తెలిపారు.

జ్యోతీరావు పూలే సేవలు చిరస్మరణీయం



జ్యోతీరావుపూలే చిత్రపటానికి నివాళులర్పించి, మాట్లాడుతున్న సేవా సమితి అధ్యక్షుడు పిట్ల నాగేష్, నరేష్



పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న కల్పన తదితరులు

సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో మహాత్మా జ్యోతీరావు పూలే జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొని ఆయన సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. పూలే విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మారేడుపల్లి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయులు, సామాజిక ఉద్యమకారులు, మార్గదర్శి జ్యోతీరావుపూలే సేవలు చిరస్మరణీయమని దివంగత నగర తొలి మేయర్ కొర్వి కృష్ణస్వామి సేవా సమితి అధ్యక్షుడు పిట్ల నాగేష్ ముదిరాజ్ కొనియాడారు. గురువారం మోండా డివిజన్ పరిధిలోని ఓల్డ్ మారేడుపల్లిలో జ్యోతీరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురువారం విశ్వేశ్వరయ్య భవన్‌లో జ్యోతీరావు పూలే జయంతి వేడుకల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి సామాజిక సేవా కార్యక్రమంలో నిరంతరం పాటుపడుతున్న పలువురికి పూలే అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మారేడుపల్లికి చెందిన సేవాసమితి అధ్యక్షుడు పిట్ల నాగేష్ ముదిరాజ్‌కు పూలేఅవార్డును బహూకరించారు. ఈ కార్యక్రమంలో కె.నరేష్, సంజయ్, మధు, ప్రేమ్, వీరవర్ధన్‌గౌడ్, ప్రదీప్, రాజగోపాల్ పాల్గొన్నారు.

మహిళా విద్యాప్రదాత

● చిలకలగూడ: చదువు నిరాకరింపబడ్డ మహిళలకు విద్యను అందించిన విద్యా ప్రదాత జ్యోతీరావు పూలే అని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పులి కల్పన అన్నారు. మెట్టుగూడ డివిజన్, హమాల్‌బస్తీలో పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. డీబీఎఫ్ చేపట్టిన భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రచారోద్యమాన్ని ప్రారంభించారు. అనంతరం కల్పన మాట్లాడుతూ, తన భార్య సావిత్రిపూలేకు చదువు నేర్పించి, బాలికలకు పాఠశాలలను పూలే ప్రారంభించారన్నారు. అణగారిన వర్గాల జీవితాలకు చదువు అనే ఆయుధాన్ని ఇచ్చారన్నారు. పూలేను గురువుగా ప్రకటించుకుని డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ భారత రాజ్యాంగం అందించరని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ నాయకులు సుజాత, శశికళ, పార్వతి, మానసమ్మ పాల్గొన్నారు.

● బౌద్ధనగర్: సికింద్రాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో గురువారం మహాత్మా జ్యోతీరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పార్శీగుట్ట ఎమ్మార్పీఎస్ కేంద్ర కార్యాలయంలో కన్వీనర్ డప్పు మల్లికార్జున్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ తదితరులు జ్యోతీరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిలకలగూడ గాంధీబొమ్మ వద్ద జరిగిన వేడుకల్లో సీఐటీయూ సికింద్రాబాద్ కార్యదర్శి టి.మహేందర్ జ్యోతీరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణచివేతకు గురైన బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతీరావుపూలే అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు, సూర్యప్రసాద్, రవి, రాజు పాల్గొన్నారు.



లాలాపేట్‌లోని జ్యోతీరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రేమ్‌లాల్, మహేష్, ప్రవీణ్‌లాల్, కిషోర్ యాదవ్, రవి, హరినాథ్ తదితరులు - తార్నాక, ఆంధ్రజ్యోతి



అడ్డగుట్ట ఎస్సీ అంబేడ్కర్ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రాంలీల, సొసైటీ అధ్యక్షుడు బి.నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడు నరేందర్, ప్రధానకార్యదర్శి రాజారత్నం, లలిత - అడ్డగుట్ట



పార్సీగుట్ట కార్యాలయంలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు మల్లికార్జున్, గోవింద్ నరేష్



చిలకలగూడలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీఐటీయూ కార్యదర్శి మహేందర్